క్లుప్తంగా

ఘనంగా భగత్‌సింగ్ జయంతి



భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

ధర్మవరం: పట్టణంలోని శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం భగత్‌సింగ్ జయంతిని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్‌ఐ హుస్సేన్‌పీరా, ఆర్ఎస్ఎస్ విభాగ్ సామాజిక సమరసత ప్రముఖ్ వివేకానంద, హిందీ పండిట్ వేణుగోపాలాచార్యులు, ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు చెన్నయ్య, ఓబిలేసు, కళాశాల కరస్పాండెంట్ జగదీష్ హాజరయ్యారు. భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు.

జాషువాకు ఘన నివాళి

కదిరి అర్బన్: స్థానిక ఎస్టీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం గుర్రం జాషువా జయంతిని తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.స్మిత మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో జన్మించిన సాహితీవేత్తల్లో గుర్రం జాషువా ధ్రువతారగా నిలిచారన్నారు. కులవివక్షకు గురైన ఆయన తన రచనలతో మానవతా విలువలను పెంపొందించారన్నారు. జాషువా సాహిత్య సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శివప్రసాద్, అధ్యాపకులు సుందర్‌మోహన్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

37 మంది విద్యార్థులకు సైకిళ్లు



ఆర్డీటీ పంపిణీ చేసిన సైకిళ్లతో విద్యార్థులు

గాండ్లపెంట: మండల పరిధిలోని రెక్కమాను ఉన్నత పాఠశాలలో చదువుతున్న 37 మంది విద్యార్థులకు శుక్రవారం ఆర్డీటీ ఆర్డీ శాంతమ్మ ఆధ్వర్యంలో సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. గ్రామీణ విద్యార్థుల సంక్షేమానికి ఆర్డీటీ కృషి చేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ప్రమదారాణి, ఎస్టీఎల్ రాంప్రతాపరెడ్డి, ఏటీఎల్ కృష్ణ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కదిరి తహసీల్దార్‌గా సునీత



కదిరి అర్బన్: కదిరి తహసీల్దార్‌గా సునీత శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న రెగ్యులర్ తహసీల్దార్ నటరాజ్ సెలవులో వెళ్లారు. డిప్యూటీ తహసీల్దార్‌గా పని చేస్తున్న సునీతను ఎఫ్ఏసీగా ఉన్నతాధికారులు నియమించారు. బాధ్యతలు చేపట్టిన సునీతకు పలువురు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు.

మసీదు అభివృద్ధి కమిటీ ఎంపిక

ముదిగుబ్బ: మండల కేంద్రంలోని జామియా మసీదులో శుక్రవారం ముస్లింలు, జమాత్ సభ్యుల ఆధ్వర్యంలో మసీదు అభివృద్ధి కమిటీ ఎంపిక జరిగింది. కమిటీ ప్రెసిడెంట్‌గా ఇమామ్ షరీఫ్, వైస్ ప్రెసిడెంట్‌గా ఏనుగుల అల్లా బకాష్, ముతవల్లీగా గుజరీ బాబ్జాన్, సెక్రటరీగా షబ్బీర్, ట్రెజరర్‌గా సయ్యద్‌బాబా సాహెబ్, జాయింట్ సెక్రటరీగా చింతపండు హైదర్‌వలి, సభ్యులుగా సాదిక్ ఆలీ, నబీరసూల్, పక్రుద్దీన్, సలీం, బాలముని, నిసార్, రెడ్డప్ప, అపోలో షరీఫ్, జిమ్ ముబారక్, షరీఫ్, చాంద్‌బాషా, మౌలా, బాదర్‌వలీ, బాషాను ఎంపిక చేశారు.

బైజూస్ ట్యాబ్స్ విద్యకే ఉపయోగించాలి



విద్యార్థులకు బైజూస్ ట్యాబ్‌లపై అవగాహన కల్పిస్తున్న ఎంఈఓ రాజేశ్వరి దేవి

ధర్మవరం అర్బన్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేసిన బైజూస్ ఈ కంటెంట్ ట్యాబ్‌లను విద్యార్థులు చదువుకునేందుకు ఉపయోగించాలని ఎంఈఓ-1 రాజేశ్వరిదేవి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని బీఎస్ఆర్ మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో గతేడాది విద్యార్థులకు అందించిన బైజూస్ ట్యాబ్స్‌ను పరిశీలించారు. ట్యాబ్స్ ఏ విధంగా పని చేస్తున్నాయి? ఎలా ఉపయోగిస్తున్నారని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. ట్యాబ్‌లను ఏ ఇతర విషయాలకు ఉపయోగించరాదని సూచించారు. నెట్ సెంటర్ల నిర్వాహకులు సైతం విద్యార్థుల ట్యాబ్‌లల్లో గేమ్స్, వీడియోలు ఎక్కించరాదని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి విద్యార్థులకు అందిస్తున్న విద్యపై ఆరా తీశారు.

వైఎస్సార్‌సీపీ జెండా ఎగరేద్దాం

- 2024 ఎన్నికల్లో విజయమే లక్ష్యం
- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి అర్బన్: 2024 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగరేద్దామని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం పుట్టపర్తి మండలం చెర్లోపల్లి, వెంగళమ్మచెరువు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను కుల మతాలకు పార్టీలకు అతీతంగా అమలు చేసిందన్నారు. పార్టీకి అత్యధిక మెజార్టీ వచ్చేలా ప్రతి నాయకుడు, కార్యకర్త పని చేసి పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలో రూ.వందల కోట్లతో అభివృద్ధి పనులు చేశామని వెల్లడించారు. మరింత అభివృద్ధి సాధించాలంటే తప్పకుండా ఈ ఎన్నికల్లో వైఎస్ జగన్‌ను సీఎంగా చేసుకోవాలన్నారు. 2019 ఎన్నికల్లోనే 33 వేల మెజార్టీ సాధించామని, ఎన్నో సంక్షేమ పథకాల అమలు తర్వాత వస్తున్న ఎన్నికల్లో కనీసం 50 వేలకు పైగా మెజార్టీ సాధించేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ఏవీ రమణారెడ్డి, మండల కన్వీనర్ నరసారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ ఈశ్వరరెడ్డి పరిశీలకులు మాధవరెడ్డి, ఫోటో సాయి, వైస్ ఎంపీపీలు హనుమంతరెడ్డి, రంగన్న, మాజీ మండల కన్వీనర్ గంగాద్రి, సర్పంచ్ వెంకటేష్, సచివాలయ కన్వీనర్లు రమణారెడ్డి, హనుమంతరెడ్డి, నాయకులు నరేష్, లోకనాథ్‌రెడ్డి, బయపరెడ్డి, తిప్పారెడ్డి, నాగరాజు, గంగిరెడ్డి, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.



మారాల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

పథకాలే గెలుపునకు సోపానాలు..

పుట్టపర్తి: సీఎం జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పార్టీ విజయానికి సోపానాలుగా మలుచుకోవాలని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం బుక్కపట్నం మండలంలోని కృష్ణాపురం, యాదలంకపల్లి, మారాల, గశికవారిపల్లి పంచాయతీల్లో వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికలు చాల కీలకమన్నారు. ఎల్లో మీడియా కుట్రలు, కుతంత్రాలను తిప్పికొట్టాలని సూచించారు. టీడీపీ హయాంలో మాజీ మంత్రి రఘునాథరెడ్డి పుట్టపర్తిని గాలికొదిలేశారన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి దాకా రూ.కోట్లతో సిమెంట్ రోడ్లు, తారు రోడ్లు, సచివాలయాలు, ఆర్బీకేలు, విలేజ్ హెల్త్ క్లినిక్స్ నిర్మించడం జరిగిందన్నారు. నాడు-నేడుతో పాఠశాలల రూపురేఖలు మార్చివేశామన్నారు. ఇదంతా అభివృద్ధి కాదా? అని ప్రతి పక్షాలను ప్రశ్నించాలన్నారు. నియోజకవర్గంలో రికార్డ్ స్థాయిలో జాతీయ రహదారులు మంజూరు చేయించుకొచ్చామని పేర్కొన్నారు. ముదిగుబ్బ నుంచి కోడూరు తోపు వరకు 342 జాతీయ రహదారి, విజయవాడకు గ్రీన్ ఫీల్డ్ హైవే, కదిరి-ఓడీ చెరువు మీదుగా రహదారికి సంబంధించి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఆయా కార్యక్రమాల్లో మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బీఆర్పీ కేశప్ప, మండల సచివాలయాల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, మండల అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ వెంకట చౌదరి, కృష్ణాపురం పంచాయతీ సర్పంచ్ హుస్సేన్, రిటైర్డు హెచ్ఎం, సీనియర్ నాయకుడు భాస్కర్‌రెడ్డి, గోవిందు, కిష్ట, యాదలంకపల్లి పంచాయతీకి సంబంధించి మాజీ సొసైటీ అధ్యక్షుడు, పార్టీ సీనియర్ నాయకుడు విజయారెడ్డి, మాజీ సర్పంచ్ గంగమనాయకుడు, సచివాలయ కన్వీనర్ రాజు, మారాల పంచాయతీకి సంబంధించి వైస్ ఎంపీపీ ఆదినారాయణ, సింగిల్ విండో అధ్యక్షుడు బాలం రమణారెడ్డి, పుల్లారెడ్డి, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ రామమోహన్, జగన్ మోహన్ రెడ్డి, గశివారిపల్లికి సంబంధించి సర్పంచ్ గోవిందరెడ్డి, మాజీ సర్పంచులు రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ రంగారెడ్డి, ఆనందరెడ్డి, పుల్లారెడ్డి, ప్రతాప్ రెడ్డి, చింతల్‌రెడ్డి, డీలర్ నల్లపరెడ్డి, సచివాలయ పంచాయతీ కన్వీనర్లు హరినాథరెడ్డి, జయచంద్రారెడ్డి, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే జగనన్న లక్ష్యం



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

- గడప గడపకూ మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి

ధర్మవరం: అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని 4వ వార్డులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వార్డులో ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని వివరించారు. పలువురు ప్రజలు వార్డులో విద్యుత్ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఇందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ..విద్యుత్ సమస్యను పరిష్కరించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. అనంతరం వార్డులో మున్సిపల్ ప్రాథమికోన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించారు. త్వరితగతిన అదనపు తరగతి గదుల నిర్మాణాలను పూర్తి చేయాలని సూచించారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య నివారణకు కదిరి గేట్ వద్ద ఆర్‌వోబీ (రైల్వే ఓవర్ బ్రిడ్జి)ని నిర్మించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఇందుకు సంబంధించి ఆర్‌వోబీ కింద ఇళ్లు కోల్పోయే వారికి ప్రభుత్వం నష్ట పరిహారంతో పాటు అర్హులైన వారికి ఇంటి పట్టాలను అందించడం జరుగుతుందన్నారు. ప్రజల సంక్షేమం దృష్ట్యా ఆర్‌వోబీ నిర్మాణానికి అందరు సహకరించాలని కోరారు. మున్సిపాలిటీలో 40 వార్డులను సమానంగా అభివృద్ధి చేస్తూ సీసీ రోడ్లు, డ్రైన్‌లు నిర్మించడం జరుగుతోందన్నారు. అనంతరం వార్డులో సచివాలయాన్ని తనిఖీ చేశారు. పథకాల అమలులో వార్డు వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పారదర్శకంగా పని చేయాలన్నారు. ఎక్కడైనా చిన్నపాటి అవినీతి ఆరోపణ వస్తే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ వేముల జయరామిరెడ్డి, మున్సిపల్ డీఈ వన్నూర్‌స్వామి, కౌన్సిలర్లు జేసీబీ రమణ, బ్రహ్మ,గజ్జల శివ, నీలూరి వెంకటరాముడు, శంకరతేజ, నాయకులు ఎస్సీ బాషా, కాచర్ల అంజి, గడ్డం రంగ, కత్తె పెద్దన్న, ఖాదర్‌వలి, బైముతక రమణ, కేశగాళ్ల క్రిష్ణ, జెన్నే చందు, ట్రాన్స్‌కో ఏఈ కొండారెడ్డి, హౌసింగ్ ఏఈ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

రూ.1.25 కోట్లతో గంగమ్మ ఆలయ నిర్మాణం

కదిరి అర్బన్: మండల పరిధిలోని యర్రదొడ్డి గంగమ్మ ఆలయ నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యర్రదొడ్డి గంగమ్మ ఆలయాన్ని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో దేవదాయ ధర్మదాయ శాఖ పరిధిలోకి తీసుకొచ్చామన్నారు. కామన్ గుడ్‌ఫండ్ (సీజీఎఫ్) నిధులు రూ.కోటి, దేవస్థానం నిధులు రూ.25 లక్షలు మొత్తం రూ.1.25 కోట్ల అంచనాతో ఆలయం నిర్మిస్తున్నామన్నారు. అంతకుముందు గంగమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరనాథ్ రెడ్డి, ఖాద్రీ ఆలయ చైర్మన్ గోపాలకృష్ణ, ఆలయ ఈఓ రామాంజనేయులు, జెడ్పీటీసీ రాధాబాయి, ఎంపీడీఓ అంజనప్ప, నాయకుల మధుసూదన్ రెడ్డి, మండల కన్వీనర్ ప్రకాష్, సర్పంచ్ తోట లక్ష్మి, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణికంఠ నాయక్, పంచాయతీ కార్యదర్శి శారద పాల్గొన్నారు.



ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ

షెడ్యూల్డు కులాలకు అండగా ప్రభుత్వం

అమడగూరు: షెడ్యూల్డు కులాలకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఓడీచెరువులోని మండల పరిషత్ కార్యాలయంలో అమడగూరు, ఓడీచెరువు, నల్లమాడ మండలాలకు చెందిన సేంద్రియ వ్యవసాయం చేస్తున్న 96 మంది షెడ్యూల్డు కులాల రైతులకు వంద శాతం సబ్సిడీతో ఉచితంగా వ్యవసాయ పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రమణారెడ్డి మాట్లాడుతూ.. వందశాతం సబ్సిడీతో రైతులకు అవసరమయ్యే డ్రమ్ములు, లింగా కర్షక బుట్టలు, టార్పాలిన్ అందజేయడం జరిగిందన్నారు. అలాగే రూ.10 వేలు విలువ చేసే పీఎమ్‌డీఎస్ విత్తన కిట్లు అందజేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 1,770 మంది షెడ్యూల్డు కులాల వారికి రూ.1.77 కోట్లు విలువ చేసే వ్యవసాయ ఉపకరణములను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. పుట్టపర్తి నియోజకవర్గానికి చెందిన 264 మందికి రూ 26.40 లక్షల వ్యయంతో పరికరాలను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సారయ్య, ఈఓ శంకరయ్య, ఏడీఏ సత్యనారాయణ, ఎంపీపీ ఫర్వీన్ బాను, కన్వీనర్ రాజునాయుడు, మండల అగ్రి బోర్డు చైర్మన్ లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విత్తన కిట్లు అందజేస్తున్న జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ముదిగుబ్బ: మండల పరిధిలోని దొరిగిల్లు క్వాటర్స్‌కు చెందిన వడ్డే అనంతయ్య ఇటీవల గణేష్ పండగ సందర్భంగా ఇరువర్గాల మధ్యన జరిగిన ఘర్షణలో మృతి చెందాడు. శుక్రవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సతీమణి కేతిరెడ్డి సుప్రియ మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం రూ.లక్ష ఆర్థికసాయం చేశారు.



మృతుడి కుటుంబ సభ్యులకు రూ.లక్ష ఆర్థికసాయం అందజేస్తున్న ఎమ్మెల్యే సతీమణి కేతిరెడ్డి సుప్రియ

జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలి

కనగానపల్లి: ప్రతి ఒక్కరూ జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలని ఎంఈఓ అరుణమ్మ తెలిపారు. మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం నా భూమి- నా దేశం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కనగానపల్లిలోని జెడ్పీ, కేజీబీవీ, మోడల్ స్కూల్ విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు, అధికారులు శాంతి ర్యాలీలు నిర్వహించారు. అనంతరం స్థానిక బస్టాండ్ కూడళ్లలో విద్యార్థులతో మానవహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ- శ్రీదేవి, ఎస్ఓ నరసమ్మ, స్థానిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పీసీ చైర్మన్లు, పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బత్తలపల్లి: మండలంలోని అప్పరాచెరువు సచివాలయం వద్ద శుక్రవారం నా భూమి-నా దేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా ప్రతి ప్రాంతం నుంచి మట్టి సేకరించడం జరుగుతోందని ఎంపీడీఓ సౌజన్యకుమారి తెలిపారు. అనంతరం విద్యార్థులతో పంచ ప్రాణ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ దివాకర్, పంచాయతీ కార్యదర్శి అలువేలు మంగమ్మ, ప్రధానోపాధ్యాయురాలు ప్రమద, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, సత్యనారాయణరెడ్డి ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్పీకుంట: అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ర్యాలీ చేపట్టారు. మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి ఉపాధ్యాయులు సేకరించిన మట్టిని విద్యాశాఖ అధికారి కార్యాలయంలో అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిరీషారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కనగానపల్లిలో నా భూమి- నా దేశం కార్యక్రమం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

తాడిమర్రి: ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించి, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు అరుణ అధ్యక్షతన శుక్రవారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. తొలుత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించి పర్యావరణాన్ని కాపాడుకుందామన్నారు. ప్లాస్టిక్‌తో ప్రజలు అనారోగ్యానికి గురువుతున్నారన్నారు. నిత్యావసర సరుకులు, ఇతర సరుకులు, వస్తువుల వాడకానికి పేపర్ గుడ్డ సంచులను ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు, బంధుమిత్రులకు ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచు బండారు బాలమ్మ, ఎంఈఓ కృష్ణమోహన్, కార్యదర్శులు రిజ్వానా బేగం, ప్రమీల, ఉపాధ్యాయులు నాగరాజు, మదన్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజనేయులు, నాయకులు బండారు పెద్ద ఓబిలేసు, బాబాఫక్రోద్దీన్, సిద్దే రామకృష్ణారెడ్డి, బీసాని లక్ష్మన్న, విశ్వనాథ్, సిద్దే ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి

గుండె జబ్బులు రాకుండా జాగ్రత్తలు పాటించాలి

ధర్మవరం అర్బన్: నేటి పోటీ ప్రపంచంలో చిన్న వయసులోనే గుండెజబ్బుల బారిన పడుతున్నారు. తగిన జాగ్రత్తలు పాటించి గుండెజబ్బులకు గురికాకుండా ఉండాలని స్పందన ఆసుపత్రి వ్యవస్థాపకుడు, వైద్యులు టీఎం బషీర్, వై. సోనియాలు తెలిపారు. పట్టణంలోని స్పందన ఆసుపత్రిలో శుక్రవారం ప్రపంచ గుండెపోటు దినోత్సవం సందర్భంగా గుండెజబ్బులపై అవగాహన కల్పించారు. అనంతరం కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో స్పందన ఆసుపత్రి వైద్యులు పావని, జ్యోతి, సతీష్, బిందు, గాంధీ, మేనేజర్ బాబా, దిల్‌దార్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

అనారోగ్యంతో వార్డు మెంబర్ మృతి

అమడగూరు: మండలంలోని ఏ పుట్లవాండ్లపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ పార్టీకి చెందిన వార్డు మెంబర్ సిద్ధ వెంకటరమణ (72) గురువారం అర్ధరాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు గ్రామానికి చేరుకుని వెంకటరమణ మృతదేహానికి నివాళి అర్పించారు.

నేటి నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు

ధర్మవరం రూరల్/అమడగూరు/గాండ్లపెంట/తనకల్లు/బత్తలపల్లి/తలుపుల/తాడిమర్రి: ధర్మవరం మండలం కుణుతూరులో వైద్యులతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు డాక్టర్ పుష్ప తెలిపారు. అమడగూరు మండలం తుమ్మల ఉన్నత పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ మునెప్ప పేర్కొన్నారు. గాండ్లపెంట మండలం కటారుపల్లి సచివాలయంలో వైద్య పరీక్షలు చేస్తామని ఎంపీడీఓ రామానాయక్ తెలిపారు. కార్యక్రమానికి అతిథిగా ఎమ్మెల్యే సిద్దారెడ్డి హాజరవుతారని మండల కన్వీనర్ రవీంద్రారెడ్డి తెలిపారు. తాడిమర్రి మండలం పిన్నదరిలో నిర్వహించే వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ విజయలక్ష్మి కోరారు. తనకల్లు ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ నరసింహులు తెలిపారు. తలుపుల మండలం వేపమానిపేట విలేజ్ క్లినిక్‌లో వైద్య శిబిరం ఉంటుందని ఎంపీడీఓ కిరణ్‌మోహన్‌రావు, తెలిపారు. బత్తలపల్లి మండలం అప్పరాచెరువు సచివాలయంలో వైద్య శిబిరానికి సంబంధించిన ఏర్పాట్లను ఎంపీడీఓ సౌజన్యకుమారి, వైద్యాధికారి గంగిరెడ్డి, ఈఓఆర్డీ దివాకర్, ఎంపీపీ త్రివేణి, మండల కన్వీనర్ బయపరెడ్డి పరిశీలించారు.

శుద్ధజల ప్లాంట్ల ఏర్పాటు

నల్లమాడ: ఆర్.రామాపురం వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో 500 లీటర్ల సామర్థ్యం కలిగిన ఆర్ఓ ప్లాంట్‌ను శుక్రవారం ప్రిన్సిపాల్ సుజాత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాఠశాలలో నెలకొన్న తాగునీటి సమస్యను సాహితీ గగన్ మహల్ సంస్థ అధ్యక్షుడు, పెనుకొండకు చెందిన ప్రముఖ న్యాయవాది జే ప్రతాప్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముంబై సీఈఓ, ఎండీ అయిన మఠం వెంకటరావు (ఎంవీ రావు) దృష్టికి తీసుకెళ్లడంతో ఆర్ఓ ప్లాంట్‌ను వితరణ చేశారని తెలిపారు. ఆర్ఓ ప్లాంట్ వితరణ చేసిన ఎంవీ రావుకు ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాది ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

కదిరి అర్బన్: మండల పరిధిలోని కాళసముద్రం అంబేద్కర్ గురుకుల పాఠశాలలో శుక్రవారం ఆర్వో వాటర్ ప్లాంట్‌ను కళాశాల ప్రిన్సిపాల్ దాదాపీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురుకులంలో తాగునీటి సమస్య ఉందని సాహితీ గగన్ మహల్ సంస్థ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. స్పందించిన ఆయన 500 లీటర్ల సామర్థ్యం కలిగిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు.



ఆర్ఓ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ సుజాత

'బత్తల' సేవా కార్యక్రమాలు అభినందనీయం



కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డా.బత్తల హరిప్రసాద్

కదిరి: వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ బత్తల హరిప్రసాద్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని నాయకులు అన్నారు. బత్తల జన్మదిన వేడుకలు శుక్రవారం కదిరి పట్టణం, పలు మండల కేంద్రాల్లో జరుపుకున్నారు. పట్టణంలోని వడ్డెర కల్యాణ మండపం నిర్మాణం జరుగుతున్న ప్రాంతంలో డా.బత్తల సమక్షంలో వడ్డెర సంఘం నాయకులు కేక్ కట్ చేశారు. బత్తల స్వగృహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బత్తల మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకూ న్యాయం చేస్తున్నారన్నారు. సీఎం జగన్‌ను ఆదర్శంగా తీసుకుని సేవా కార్యక్రమాలకు సాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

కదిరి: స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో శనివారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించనున్నట్లు చైర్‌పర్సన్ పరికి నజీమున్నీసా, కమిషనర్ శ్రీహరిబాబు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. కౌన్సిల్ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులతో పాటు మున్సిపల్ అధికారులు తప్పక హాజరుకావాలని కోరారు.

తప్పిన ప్రమాదం

పుట్టపర్తి అర్బన్: బెంగళూరు నుంచి పుట్టపర్తికి వెళ్తున్న కారు (కేఏ04 ఏఏ 4448) అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న బండ రాళ్లపైకి దూసుకెళ్లింది. ఈ ఘటన శుక్రవారం పుట్టపర్తి మండలం వెంకటగారిపల్లి సమీపంలోని గంటల మారెమ్మ కనుమ వద్ద చోటుచేసుకుంది. కారు ముందుభాగం, ఇంజిన్ దెబ్బతింది. డ్రైవర్ రాజు ఒక్కడే ఉండడంతో ఎటువంటి ప్రమాదం జరగలేదని పోలీసులు తెలిపారు.

అనుచిత వ్యాఖ్యల కేసులో వ్యక్తి అరెస్ట్

కదిరి అర్బన్: స్కిల్ స్కాం కేసులో చంద్రబాబుకు రిమాండ్ విధించిన ఏసీబీ కోర్టు న్యాయమూర్తి హిమబిందుపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు పోస్టు చేసిన గాండ్లపెంట మండలానికి చెందిన గుండ్లపల్లి శ్రీరాములును శుక్రవారం కదిరి పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. వైషమ్యాలను రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టిన ఇతనిపై కదిరి పట్టణ పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు నమోదయ్యాయి. వీటి దర్యాప్తులో భాగంగా గుండ్లపల్లి జగదీష్‌ను అరెస్ట్ చేసి జడ్జి ముందు హాజరుపరిచినట్లు పట్టణ సీఐ నారాయణరెడ్డి తెలిపారు.

ముగిసిన క్రీడా పోటీలు

నల్లచెరువు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు శుక్రవారం ముగిశాయి. అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ చూపిన వారిని జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు ఆర్గనైజింగ్ సెక్రెటరీ వి.షఫీ తెలిపారు.

ఎస్ఐల బదిలీ

తనకల్లు: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్న ఎస్ఐ రాంభూపాల్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో వజ్రకరూరరు ఎస్ఐగా పనిచేస్తున్న కే.రాజశేఖర్ బదిలీపై ఇక్కడికి రానున్నట్లు సమాచారం.ఎస్ఐ రెండు రోజుల్లో విధుల్లో చేరనున్నట్లు తెలిసింది.

నల్లచెరువు: మండలంలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న వరలక్ష్మిని పోలీసు ఉన్నతాధికారులు పుట్టపర్తి వీఆర్‌కు బదిలీ చేశారు. ఆమె స్థానంలో కె.ఎమ్ లింగన్న బదిలీపై ఇక్కడికి రానున్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయురాలు అనితను సన్మానిస్తున్న దృశ్యం

నల్లమాడ: జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు అందుకున్న అనిత, మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన నజురుల్లా ఖాన్, సరస్వతమ్మను శుక్రవారం మండల ఉపాధ్యాయులు సన్మానించారు. ఆర్డీటీ ఏరియా కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఎంపీడీఓ కొండన్న, బుక్కపట్నం డైట్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ మునెయ్య, రిటైర్డ్ డైట్ లెక్చరర్ శివారెడ్డి, మండల విద్యాధికారులు వెంకటనారాయణ, సురేష్‌బాబు ఉపాధ్యాయులు వెంకట్రామిరెడ్డి, రమేష్‌బాబు, హనీఫ్ పాల్గొన్నారు.